ఉ॥ ఇచ్చెదరున్న వార లటులీయఁగఁజాలరు లేనివారలే
మిచ్చుటకేనియుఁ దగియు నీయఁ రులోభులటంచు నెల్లెడ
జొచ్చి, వివాహలగ్నములఁ జూచుచు నల్లిసయల్లునల్క
య్యచ్చపుమందగంధవహుడంతయుఁ బాపెనుదానెమాయ్యో

మ॥ సరసీజారిచకోర దంపతులకుత్సాహమ్ము గల్గించి దు
శ్చరుఁడై పాపముచక్రదంపతులకుఁ సంతాపముంగూర్చె;
క్కరికిఁ మోదముఖేదమింకొకరికిఁ గల్గఁ బ్రయత్నించుటః
సిరితోఁ బుట్టినవానినైజగుణముల్ సిద్ధాంత మెందేనియుః

మ. వరుసఁ మేల్ కరదీపికాశతములన్ భాసిల్లు పెండ్లిండ్ల పం
దిరులన్ వెన్నెలఁజొన్పి చంద్రుఁడు మరెంతేన్ శోభగల్గించె;
ష్కరుణన్ బేదకుమానిద్రవ్యయుతునిన్ గల్గాల మన్నించుటః
సిరితోఁ బుట్టినవాని నైజగుణముల్ సిద్ధాంత మెందేనియు

మ. మరియుం బెక్కు గతుల్ ప్రమోదమును నాత్మంగొల
[నారాతిరిఁ

బరహాంపూరుసనొక్క యింటనొకడా బ్రాహ్మణిగూర్చుండిన
దరియూభార్యయులోభియూపతియునుద్వాహ ప్రసంగమ్ము
వరుసఁ వాదములాడఁజొచ్చిరియభిప్రాయంబు భేదించుట

ఉ. క్రిందటిమాఘమాసమున కేమనసీతకుఁ బెండ్లియూడు ద
ప్పెందలవంపుగల్గునది పెద్దదియౌనెడ; దానియీడు వా
రెందరో కాపురంబునకునేగుటచూచితి, మీరునేనునుఁ

సదమలశీల జానకమ సత్వరముం దనమేనువాల్చె; నా
ముదుసలిలోభియున్ నిదురఁబోవఁగ జప్పున లేచి యంతటన్

చ. తనగదితల్పులున్ బెరటితల్పులు చావడితల్పున్ గనుం
గొని, గడియల్ బిగించి, చిరుగుల్ గలచాపయుఁ జింకిగోనెయున్
మునుపటియట్లమర్చుకొని, మూల్గుచు దగ్గుచు, మెల్ల మెల్లఁగా
గొణుగుచు మేనువాల్చెఁ గదిగుమ్మము ప్రక్కనె బొక్కెపల్లపై.

గీ. అల్పసంతోషులకు నిర్మలాత్ములకును,
మఱియుఁ "గస్తీఫలీ" యను మాన్యులకును
వరలు నిద్రామహాసౌఖ్యవైభవంబు
లోభులకుఁ గల్గునే యెందు లోకమందు ?

శా. ఆకాళ్లాడిన బొక్కెబల్లపయిఁ దానా చాపపై గోనెపై
నేకాంతంబుగ మేనువాల్చి తనలో నేమేమొ చింతించుచున్
మూకల్ మూగెడుదోమలందఱుము కొంచున్ నిద్రయన్మాట నే
లేకీగతిగ సమ్మహాత్ముఁడు వితర్కింపంగఁ జొచ్చెన్ మదిన్.

గీ. ఆరణాలంట ! నైరంట ! జౌర యెంత
జమపులేకన్న దాదొరసానిగుంట ?
దానియబ్బగడించిన ధనముదాచి
యుంచినట్టులె మాటాడుచున్నదిచట.

క. డబ్బున్నర కవరంపిన
నబ్బాలున కందవొక్కొ ? యందినరాఁడో ?

డబ్బున్న వారినెప్పుడు
నిబ్బందులు పెట్టుచుందు రిట్టిమూర్ఖుల్.

క. మేనల్లున కింతకు నొక
కానీకాదైనఁ జాలుఁగవ రేటికె ? నే
మైనన్ వ్రాసిన శిక్షుసు
వానిని రమ్మనుటకన్న వ్రాయఁగఁగలదే?

గీ॥ అట్టుకాదట్టుకాదు; మేనల్లుఁగూర్చి
కల తెలుంగల్ల నెటిఁగించపవలయుఁగాదె?
లేనియెడ వచ్చునో రాఁడో మేనయల్లుఁ
డటఁచు రాకున్న సీతకు బ్రతుకుగలదె?

గీ॥ అందుచేఁ గవరువ్రాయుట యన్నిగతుల
నుత్తమంబని తోచుచు నున్నదిపుడు;
ఐనఁ జిన్నయక్షరములతోఁ గానికార్డు
నందుఁ బట్టింపలేనె యెంతైనఁగాని॥

క॥ సన్నని పాళీతోడను
చిన్నయక్షరములనువ్రాసి చేర్పఁగలను నే
నెన్నైనను సంగతులను;
సన్నముగా వ్రాతుఁగాదైచాలుఁగ నాకుఁగ॥

గీ॥ మొన్ననుకలక్షరుకచేరి నున్నక్లర్కు
నడిగి యొకపాళిదెచ్చితి; నగ్గిపెట్టె

గ్గొనునాత్రింబున వారివారినడుగక గోపించి చీకాకుతో
ననెనా బ్రాహ్మణు "డేల నేడ్చెదవె జెట్టా! నీవుకష్టాత్మవై."

క॥ నీకొంప మునుఁగలేదే !
నీకోరిక తెల్లఁ దీరెనే గయ్యాళీ !
నాకొంపయె మునిఁగినదే
నాకొంపను దీసినాఁడు నాయల్లుండే".

క॥ "అల్లుండనెదరయా ! మే
నల్లుండగు రామచంద్రుఁడా ?" యన "సీ ! సీ !
ప్రేల్లాడఁ దన్నెదను మే
నల్లుండేమైన మేలైనై యుండుఁగదా ?

క॥ పదిగరిసెల రాబడియును
పదిగాకమె పగదునున్న యట్టి మహాభాగ్యం
బడదనే నల్లునిగాఁ గొనఁ
గఁదలంచిన కామరాజు గతియిందేనయా !".

క॥ అనుటయుఁ బక్కున నగియ
వ్వనజానన పలుక "నేమి వచ్చెను యయ్యా
మన కామరాజు తాతా
చనిపోయెను ? పాపమతఁడు క్షయరోగికదా ?"

గీ॥ మీకు నల్లుఁడుగాకుండ మేనుబాసెఁ
గాని, పాపము ! మీకూతు కంతమందుఁ

కునుకుపట్టిన సీత నా జననిచేరి
సంభ్రమోత్సాహములు లోన సందడింప.

ఉ॥ చిన్నికుమారి! నాయనుఁగుసీతమతల్లికా! యొక్కమారునీ
కన్నులవిప్పుమమ్మ! యిటుకన్గొనుమమ్మ! నిరంతరమ్ము నీ
మన్ననగన్నవాఁడు సుకుమారుఁడునీ హృదయప్రియుండునీ
వెన్నినరామచంద్రుఁడితఁడే! యితఁడే! యితఁడే! కుమారికా!॥

చ॥ అనియరచేత మేనిపయి నల్లనఁ దట్టినయంత సీతయున్
గనులనువిప్పి పెన్నిధినిగాంచిన పేదవిధానఁ జెంగటన్
గనియె నవీనమన్మథునికైవడిఁ గ్రాలెడుపట్టివాని నా
ననజితపూర్ణచంద్రుని గనద్గుణసాంద్రుని రామచంద్రునిన్.

మ॥ ఘనరోగాంధతమోనివృత్తియగుభాగ్యంబెల్లఁ జేకూరఁగాఁ
గనులన్ బాష్పతరంగసంఘములసంఖ్యాకంబులై మీరఁగా
ననురాగాంబుధిహృత్తటిన్ గడచిమిన్నంటంగనుప్పొంగఁగాఁ
గనియెన్ బాలికరామచంద్రముఖ రాకాచంద్రబింబంబటన్

శా॥ యోగ్యుండో హృదయప్రియుం డెదుటనేయున్నాఁడు, [నాపుణ్యమున్
భాగ్యంబున్ ఫలియించెఁదీరనిమనోవ్యాధిన్ విసర్జించి, యా
రోగ్య బెప్పటియట్లకంటె, నిఁకనే రోగంబులేదంచు, నా
రోగ్యంస్నానముఁజేసెసీత, సుకుమారుంగాంచి, కన్నీటితోన్.

చ॥ రజనిచరేంద్రుఁడా శరభరాజును, బాపము జానకమ్మ యే
త్రిజటయు, దుర్గమంబయి స్ఫురించెడు నాగదియెల్ల లంకగా

